ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 02 మార్చి 2024 , పేజీలు 8


## పారిశుద్ధ్య కార్మికుల గౌరవ వేతనం ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**-సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి**

**కుబీర్,మార్చ్ 01,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామ పంచాయతీలోపని చేస్తున్న గ్రామ సేవకులకు గత సంవత్సరం నుండి అందాల్సిన సబ్బులు,కొబ్బరి నూనె రావడం లేదని,అంతేకాకుండా 3 నెలల నుండి వారికి ఇచ్చే గౌరవ వేతనం ఇవ్వకపోవడంతో వారి కుటుంబ పోషణ చాలా దుర్భర పరిస్థితిలో ఉందని,ప్రభుత్వం వెంటనే వారి పట్ల చొరవ చూపాలని కోరుతూ వారి సమ్మెకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి వ ం ద ్ ద త ్ ం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా వంటి ఆపత్కర పరిస్థితుల్లో సైతం పారిశుద్ధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులకు దూరంగా వుంటూ గ్రామానికి సేవలందించారని,అటువంటి వీరి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు.ప్రభుత్వం తక్షణమే గ్రామ సేవకుల వేతనాలు విడుదల చేసి,వారు తిరిగి విధుల్లో పాల్గొనేలా చూడాలని ప్రభుత్వానికి కోరారు.ఈ సమ్మెలో గ్రామ సేవకులు మహేష్,పండరి,గంగారాం, నర్సయ్య,రుక్మబాయ్,లక్ష్మిబాయి,నారాయణ ఉన్నారు.



## మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,01మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వార్షిక పరీక్షలలో భాగంగా ఎలాంటి మాస్ కాపీయింగు తావు లేకుండా పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విజన్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు, సిబ్బందిని నియమించడం ద్వారా పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్ల మూసివేతకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 5 వేల 788 మంది జనరల్, 1 వేయి 146 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 5 వేల 445 మంది జనరల్, 1 వేయి 57 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి డి . జి. పి., రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి ఈనెల 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఆయా జిల్లాల పరిధిలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్, డిజిటల్ పరికరాలు తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, గత అనుభవాల దృష్ట్యా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అవసరమైన రోడ్లలో బస్సులు నడిపించాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ గ్యారంటీ పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలలోని ప్రతి మండలంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాల నిర్వహణ కొరకు అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించడంతో పాటు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ ఇతర సామాగ్రిని సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్, విద్యుత్ శాఖ అధికారి వాసుదేవ్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకులు ఉదయ బాబు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, ఏ.ఈ. ఫిరోజ్ ఖాన్, జిల్లా పరిషత్ పర్యవేక్షకులు తోటాజీ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య



# డిపిఓగా బిక్షపతి గౌడ్ బాధ్యతల స్వీకరణ



**ఆసిఫాబాద్ ప్రతినిధి 1మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారిగా బి .బిక్షపతి గౌడ్ శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి డిఎల్పిఓ గా పనిచేయగా పదోన్నతిపై ఆసిఫాబాద్ జిల్లా డిపిఓగా ప్రభుత్వం నియమించడంతో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి పల్లెల ప్రగతికి ప్రత్యేక కార్యచరణలతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డి ఎల్ పి ఓ లు ఉమర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుంది



**నేరడిగొండ ,మార్చ్1,సూర్య మేజర్ న్యూస్**

సిసి రోడ్డు కొరకు భూమి పూజ చేసిన ఆడ గజేందర్. మండలంలోని తేజాపూర్ లో వంజరి జ్ఞానేశ్వర్ ఇంటి నుండి హనుమాన్ టెంపుల్ వరకు 20 లక్షల రూపాయలతో సి సి రోడ్డు నిర్మాణానికి బోత్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు పార్టీలకతీతంగా బోత్ నియోజవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఆడే వసంతరావు బ్లాక్ కమిటీ అధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి బోత్ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బాడాల గంగాధర్అ,ల్లూరి ప్రతాపరెడ్డి ఏలేటి జీవన్ రెడ్డి,వన్ జరి జ్ఞానేశ్వర్ మౌలానా, ముత్యాల పోతన్న,రాజు,పండరి, గ్రామస్తులు ఉన్నారు.


## సీసీ రోడ్డు పనుల కు భూమి పూజ

**బోథ్ మార్చ్ 1,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రములోని 6 వార్డ్లో శుక్రవారం బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ ( 8 లక్షల)నిధులతో ఎంపీపీ తుల శ్రీనివాస్ సీసీ రోడ్ భుమి పూజ చేయడం జరిగింది.కాలనీ వాసులు మాట్లాడుతూ బురద రోడ్లతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డు ప్రాంబించడం చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్కి,ఎంపీపీ తుల శ్రీనివాస్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ బోథ్ మండలన్ని ఈ పది సంవత్సరాలు చాలా అభివృద్ధి పనులు చేయడం జరిగింది,ఇక ముందు కూడా అనిల్ జాదవ్ సహకారంతో మును ముందు కూడా అభివృద్ధి చేసుకుందాం అని,అలాగే బోథ్లో మేజరిటి ఓట్లు అనిల్ జాదవ్ కు వేసి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంగం అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ప్రశాంత్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉమేష్,బోడ్డు శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్ ,మాజీ వర్డ్ సభ్యులు బింగి మచ్చేదర్, ఎంపీటీసీ మహిపాల్,తుకారాం,రాజ్ కుమార్, అడేపు శ్రీనివాస్,ఇమ్రాన్, ముబీన్, బబుసింఘ్,రాములు,మేడిపల్లి శంకర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పోషకాహార కూరగాయలతోనే ఆరోగ్యానికి మేలు



**ఖానాపూర్,01మార్చి ,సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మండలంలోని సింగాపూర్, బావాపూర్(ఆర్), పాత తర్లపాడ్, సత్తనపల్లి,అడవి సారంగాపూర్,బీర్నంది,పాత ఎల్లాపూర్, ఇక్బాల్పూర్, ఎర్వచింతల్, కొలాంగూడ, దేవునిగూడ గ్రామాలలో ఉన్నటువంటి కుటుంబాలకు రిలయన్స్ ఫౌండేషన్ మరియు డ్రీమ్ సొసైటీ వారు పోషకాహార కూరగాయలపైన గత జూన్, జూలై లో అవగాహన కల్పించడం జరిగింది అని సొసైటీ సభ్యులు అన్నారు. అయితే పోషకాహార కూరగాయల లబ్ధిదారులను గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యుల ద్వారా గుర్తించి వారికి కూరగాయల విత్తనాలను అందించగా గత ఆరు మాసాల నుండి పోషకాహార కూరగాయలు తింటూ ఆరోగ్యంగా ఉంటున్నామని లబ్దిదారులు తెలియజేయడం జరిగింది అని సొసైటీ సభ్యులు తెలిపారు. బయట మార్కెట్లో దొరికే రసాయన కూరగాయలు తినడం వల్ల అనారోగ్యపాలై ఆసుపత్రుల్లో డబ్బులు వెచ్చించే పరిస్థితి ఉండేది అని,ప్రస్తుతం ఆరోగ్యంగా ఉంటున్నామంటే రిలయన్స్ ఫౌండేషన్, డ్రీమ్ సొసైటీ వారి పోషకాహార కూరగాయల అవగాహన అని వారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పాత తర్లపాడ్ కు చెందిన కొత్తపల్లి మమత, సోమిరెడ్డి లక్ష్మి, బావాపూర్(ఆర్) కు చెందిన పటేల్ శారద,అశోక్, సింగాపూర్కు చెందిన దేవిదాస్ చెప్పడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రీమ్ సొసైటీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చిన్నయ్య,గ్రామ అభివృద్ధి ఫోరమ్ సభ్యులు,లబ్దిదారులు పాల్గొనడం జరిగింది.

## ఈ నెల 2న దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి

**- జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఈ నెల 2న దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాలీల ఎస్టి హెూదా విషయంపై ప్రధానమంత్రి స్పందించాలి

**- మాలి మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే**

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 01 సూర్య మేజర్ న్యూస్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల నాలుగో తేదీన అదిలాబాద్ జిల్లా కేంద్రానికి రానున్న సందర్భంగా అసెంబ్లీ లో మాలీల ఎస్.టి హెూదా బిల్లు పాసై ఆమోదం కోసం కేంద్రానికి పంపిన బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న బిల్లు పై ప్రధానమంత్రి స్పందించి మాలికులస్తులకు న్యాయం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గత 23 సంవత్సరాలుగా ఆంధ్రాలో ఎస్టీలుగా ఉండి తెలంగాణలో బీసీలుగా ఉన్న మాలికులస్తులు తెలంగాణ మాలిలకు ఎస్టీ హెూదా కావాలని అనేక పోరాటాలు చేశారని, మాలీల పోరాటాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గత 2023 ఫిబ్రవరి 10వ తేదీన అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపడం జరిగిందని సూచించారు. అది కేంద్రం వద్ద పెండింగ్లో ఉందని రాబోయే ఎన్నికలలో కేంద్రం ఆమోదించి మాలిలకు ఎస్టీ హెూదా కల్పిస్తున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించాలని ఆయన కోరారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉన్న మాలికులస్తులకు ఎస్టీ హెూదా లభించడం వలన సామాజిక న్యాయం పొందగలుగుతారని, మహాత్మ జ్యోతిరావు పూలే వారసులైన మాలి కులస్తులకు ఎస్టీ హెూదా కల్పించి సామాజిక న్యాయం అందించేలా భాజపా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## పట్టణంలోని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**ఖానాపూర్,01మార్చి ,సూర్య మేజర్ న్యూస్ :**

మార్చి నెలలో ముస్లింల రంజాన్ ఉపవాసాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఖానాపూర్ పట్టణంలో అన్ని వార్డుల వీధుల్లో త్రాగునీరు,విధి దీపాలు,పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణకు మున్సిపల్ కార్యాలయం లో వ్రాత పూర్వక వినతిపత్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్లు అఫ్రీన్ బేగం, పౌజియ బేగంల ఆధ్వర్యంలో అమనుల్లా ఖాన్ షబ్బీర్ పాషా లు అందించరు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ పర్యవేక్షణ లో అన్ని ఏర్పాట్లు చేయాలని చైర్మన్ను కోరారు.అలాగే ఇదే మాసంలో జరగనున్న మహాశివరాత్రికి అన్నీ దేవాలయాలతో పాటు, గోదావరి వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఈ నెల 16వ తేదీకి వాయిదా

**- తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్. గోవర్ధన్ రెడ్డి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 9వ తేదీన నిర్వహించవలసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్. గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 9, 10 తేదీలలో వరుసగా ప్రభుత్వ సెలవు దినములు ఉన్నందున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

# ఏబిసిడి వర్గీకరణ జోలికి వస్తే ఏ రాజకీయ పార్టీనైనా బొంద పెడతాం

**- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసులపై పోలీసులు స్టేషన్ బెల్ ఇవ్వకూడదు - ఎస్సీ ఎస్టీ పిటిషన్ ఇవ్వగానే 24 గంటల్లో ఎఫ్ఐఆర్ చేయాలి - రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసుల నష్టపరిహారం వెంటనే చెల్లించాలి - మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి**



**బెల్లంపల్లి, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్:**
కొమురం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని పటేల్ గార్డెన్లో జిల్లా అధ్యక్షుడు ధూంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన ఏబీసీడీ వర్గీకరణ పేరుతో బీజేపీ పార్టీ దళితులని మోసం చేస్తుంది అని మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులుడా పసుల రాంమూర్తి శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య అతిథి జాతీయ అధ్యక్షుడు డా.పసుల రాంమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ హాజరై మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను బిజెపి పార్టీలో చేర్పించుకుంటూ మాదిగ సోదరులను బిజెపి పార్టీ మోసం చేస్తుంది అన్నారు. భారతదేశంలో ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఇంతగా కులగజ్జి రాజకీయాలు చేయలేదు బిజెపి పార్టీ అధికార దాహం కోసం ఎంతకైనా తెగిస్తుంది అని అర్థమవుతుంది అని తెలిపారు. భారతదేశంలోని ప్రజలను మతం మత్తుతో వందేళ్ల వెనూకకు నేడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని మండిపడ్డారు. ఎస్ సి వర్గీకరణ చేస్తామని మాదిగ లను పార్టీలో చేర్చు కోవడం బావ్యం కాదు అన్నారు. ముఖ్యంగా దళితుల 100 సంవత్సరాలు వెనుకకు నెట్టే కుట్ర జరుగుతుంది కాబట్టి దళిత సోదరులు ఎవరైనా బిజెపి పార్టీలో చేరవద్దు బిజెపి పార్టీలో ఉంటే బయటికి రండి అని పిలుపునిస్తున్నాం, బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు అని తెలిపిన మాలలు ఎందుకు ప్రశ్నిస్తలేరని ఆవేదన చెందారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషనరెడ్డి ఎస్ సి వర్గీకరణ కు అనుకూలం కాదు అని వారం రోజుల్లో పత్రిక ముఖంగా తెలుపకుంటే బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు. తర్వాత జిల్లా భారతీయ జనతా పార్టీ ఆఫీసులో ముట్టడిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్తమాల పుల్లయ్య, జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బాని రాజనర్సు, రాష్ట్ర కార్యదర్శి సుద్దాల వెంకటి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల ఎల్లయ్య, చింతల సత్తయ్య, కౌటాల మండల అధ్యక్షులు గాదం బాపన్న, జిల్లా యూత్ ప్రెసిడెంట్ పసుల నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి షాదీఖానా స్థలం కాబ్జా పై ప్రజావాణిలో ఫిర్యాదు

**- ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేత**



**బెల్లంపల్లి, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షాదీఖానా స్థలం కాబ్జా పై మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రజాభవన్ లో శుక్రవారం రోజున ప్రజావాణి లో ఫిర్యాదు చేసి అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి నివాసంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి ఆర్డీఓ తో మాట్లాడి షాదీఖానా స్థలం కాబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ఆ షాదీఖానా స్థలం మైనారిటీలకు అప్పగించాలని అన్నారు. ఫిర్యాదు మరియు వినతిపత్రం అందించిన వారిలో మాజీ టీపీసీసీ మైనారిటీ సెల్ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్, అమానుల్లాహ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా లోని సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయం - ఆత్రం భాస్కర్

**కడెం,మార్చ్ 01, సూర్య మేజర్ న్యూస్:**



ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తాను ఎంపీ ఎన్నికలలో పోటీ చేయబోతున్నానని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశావాహి ఆత్రం భాస్కర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసమే తాను పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాన్నారు. తన గెలుపునకు అందరూ సహకరించాలని నాయకులను ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ఇంద్రవెల్లి,మార్చ్ 01, సూర్య మేజర్ న్యూస్:**
ఈనెల 4న అదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో వివిధ అంశాలపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిఆయన మాట్లాడారు. ఈనెల 4న ప్రధాన మంత్రి నరేంద్ర మోడి జిల్లా పర్యటనలో భాగంగా అదిలాబాద్ జిల్లాలో రానున్నారని, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇంద్రప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించనున్నారని అన్నారు. ఈమేరకు భారీ బహిరంగ సభకు బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు ,యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు అరెల్లి రాజలింగు, గిరిజన మోర్చా అధ్యక్షులు మరప రాజు, బిజెపి నాయకురాలు రాధిక రాథోడ్, ఉపాధ్యక్షులు రాథోడ్ భీం రావ్, దిలీప్ మోరే రాజ వర్ధన్, బూత్అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## చెట్టు విరిగి పడటంతో రాకపోకలకు ఇబ్బంది

**కడెం,మార్చ్ 1, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలం దోస్తునగర్ గ్రామ సమీపంలోని నిర్మల్ - మంచిర్యాల ప్రధాన రహదారిపై శుక్రవారం రోజున భారీ వృక్షం విద్యుత్ 11 కెవి వైర్లతో సహా పడడంతో నిర్మల్ - మంచిర్యాల జిల్లాల ప్రయాణికులకు భారీగ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో, సంబంధిత లైనుకు విద్యుత్ సరఫరాను నిలిపివేసి, మరమ్మత్తుల పనులను చేపడుతున్నమని మండల విద్యుత్ శాఖ అధికారి సుమన్ తెలిపారు. ఈ ప్రమాదంలో రెండు,మూడు విద్యుత్ పోల్స్ డ్యామేజ్ అయ్యాయని,ఎవరికి ఎటువంటి నష్టం కలగలేదని విద్యుత్ అధికారులు తెలిపారు. రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరంగా వున్న చెట్లను తొలగించాలని స్థానికులు అంటున్నారు.



## అంబగట్ట గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**చింతలమానపల్లి,మార్చ్ 01, సూర్య మేజర్ న్యూస్:**
చింతలమానపల్లి మండలంలోని అంబగట్ట గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులను ఎంపిటీసీ రోజా సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 లక్షల రూపాయలతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలుముల రాజన్న చౌదరి సత్తన్న రేకుల హనుమంతు నేర్పుల భీమారావు కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి కృషి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి01,సూర్య మేజర్ న్యూస్ :** ధరణిలో నమోదైన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి తహశిల్దార్లు, ఉప



తహశిల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో నమోదైన భూ సమస్యలపై వివిధ దశలలో విచారించి పరిష్కరించేందుకు చర్యలు ఈ నెల 9వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, మండల అధికారులు తమ పరిధిలో నమోదైన భూ సంబంధిత దరఖాస్తులు, ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి పరిధిలో టి.ఎం.7లో పాస్ పుస్తకం లేకుండా నాలా కోసం దరఖాస్తు,టి.ఎం.16లో సేకరించిన భూముల సంబంధిత ఫిర్యాదులు, టి.ఎం.20లో ఎన్.ఆర్.ఐ. పోర్టల్, టి.ఎం.22లో సంస్థల కోసం పట్టాదారు పాస్పుస్తకం, టి.ఎం.26లో కోర్టు కేసుల సమాచారం, టి.ఎం.33లో పట్టాదార్ పాస్ పుస్తకంలో ఖాతా, పేరు, మిస్సింగ్ సర్వే నం., భూరకం, విస్తీర్ణం, భూ వినియోగం ఇతరత్రా వివరాల సవరణ అంశాలు ఉంటాయని, తహశిల్దార్ పరిధిలో టి.ఎం.4 అసైన్డ్ భూముల వారసత్వం కొరకు దరఖాస్తు, టి.ఎం.10లో జి.పి.ఎ./ఎస్.పి.ఎ. కొరకు దరఖాస్తులు, టి.ఎం.14లో ఆధార్ వివరాలు సక్రమంగా లేని నిర్దిష్ట భూ విషయాలపై దరఖాస్తు, టి.ఎం.32లో ఖాతా కలుపుట సంబంధిత అంశాలు ఉంటాయని తెలిపారు. టి.ఎం.24లో న్యాయస్థానం తీర్పు ద్వారా పట్టాదార్ పాసుపుస్తకం జారీ, టి.ఎం.15లో నిషేధిత భూముల సంబంధిత ఫిర్యాదులు, టి.ఎం.23లో సెమి-అర్బన్ ప్రాంతంలో పట్టాదారు పాస్పుస్తకం దరఖాస్తు, టి.ఎం.31లో నివాస స్థలాలుగా చూపిన ప్రాంతాలలో పాస్ పుస్తకం / నాలా సంబంధిత సమస్యలు, టి.ఎం.3లో ముటేషన్ కొరకు దరఖాస్తు, టి.ఎం.4 పట్టాదార్ పాస్ పుస్తకంతో కాని, లేకుండా కాని అసైన్డ్ భూముల వారసత్వం కొరకు దరఖాస్తు సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ తుది ఆమోదం ఉంటుందని తెలిపారు. ధరణిలో నమోదైన భూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లాలోని 18 మండలాలలోని ప్రతి తహశిల్దార్ పరిధిలో 2/3 బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈ బృందాల ద్వారా దరఖాస్తు సమయంలో జతపరిచిన దస్తావేజులు, సంబంధిత ధృవపత్రాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలుతీసుకోవాలని,పరిష్కరించబడిన వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధరణిలో వివిధ మాడ్యూల్స్ సంబంధిత అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్లు, ఉప తహశిల్దార్లు, రెవెన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల శ్రీ చైతన్యంలో సైన్స్ ఎక్స్ పో



**మంచిర్యాల టౌన్, మార్చి 1,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ మంచిర్యాల లక్ష్మీనగర్ బ్రాంచ్లో సైన్స్ ఎక్స్పో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి జాడి



పోచయ్య, జిల్లా సైన్స్ అధికారి మధు మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతి నూతన ఆవిష్కరణ వైఫల్యం తోటే మొదలవుతుందని విద్యార్థులు గ్రహించాలని సూచించారు.విద్యార్థుల పాఠశాల దశలోనే తోటి విద్యార్థులతో నూతన ఆవిష్కరణల పైన పోటీపడేలాగా ఉపాధ్యాయులు చూడాలని కోరారు.ఈ సైన్స్ ఎక్స్పోలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు దాదాపు 100 ఎగ్జిబిట్లను సిద్ధం చేసి ప్రదర్శించారు.అత్యుత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం రాజు, డివిజనల్ మేనేజర్ సదాశివారెడ్డి , ప్రిన్సిపాల్ అయూబ్, బ్రాంచ్ వన్ ప్రిన్సిపాల్ జాబిన్ , కోఆర్డినేటర్లు కోటేశ్వరరావు, జయశ్రీ, రోజారాణి, ఇంచార్జిలు రమేష్, ఆసియా, కృష్ణవేణి పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలుపొందిన ఝరి(బి) పాఠశాల విద్యార్థిని

**తానూర్,మార్చ్ 01,సూర్య మేజర్ న్యూస్**

ఆర్.బి.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో తానూర్ మండలం ఝరి(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. శిరీష జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచి శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకుంది.ఈ సందర్భంగా వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచి కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న శిరీష ను జిల్లా విద్యాధికారి ఎ.రవీందర్ రెడ్డి,ఝరి(బి) గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలేఖ్య,గ్రామ ప్రజలు అభినందించారు.



# పెద్ద బుగ్గ జాతర ఏర్పాట్లపై అధికారులతో ఆర్డిఓ సమీక్ష

## - భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలి

## - అధికారులకు ఆర్డిఓ హరికృష్ణ ఆదేశం

**బెల్లంపల్లి, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మండలం తిరుమల గ్రామపంచాయతీలోని పెద్ద బుగ్గ లో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి బుగ్గ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వర చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఆర్డీవో పి హరికృష్ణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో బెల్లంపల్లి డివిజన్ రెవెన్యూ ,పోలీస్, పంచాయతీరాజ్, దేవాదాయ, రెవెన్యూ ,అటవీశాఖల అధికారులతో ఆర్డిఓ పి హరికృష్ణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాక ప్రతిష్టాత్మకమైన పెద్ద బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి జాతర పై అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈనెల 8వ తేదీన బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో గల పెద్ద బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ వరకు జరిగే రాజరాజేశ్వర స్వామి బుగ్గ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి అధికారులు బుగ్గ జాతర ఏర్పాట్లలో నిమగ్నమైపోవాలని రెవెన్యూ పోలీస్ అటవీ దేవాదాయ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డివిజన్లోని ప్రజాప్రతినిధులు, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ అబ్దులుద్దీన్ బెల్లంపల్లి కన్నెపల్లి, భీమిని, తాండూర్ కాసిపేట, వేమనపల్లి మండలాలకు చెందిన తాసిల్దారులు, ఎంపీడీవోలు మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్,10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి01,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి డి.జి.పి., రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష





సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి ఈ నెల 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్, ఇంటర్నెట్ తదితర మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారుల సమన్వయంతో బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ అమలు చేయాలని,పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోనికి మొబైల్ ఫోన్, డిజిటల్ పరికరాలు తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీ పథకాలను రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, పురపాలక సంఘ కార్యాలయాలలో ప్రజాపాలన ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లాలలో ప్రజా పాలన సేవా కేంద్రాల నిర్వహణ కొరకు అవసరమైన మేర డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించడంతో పాటు కంప్యూటర్లు, ప్రింటర్ ఇతర సామాగ్రిని సిద్ధం చేయాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు అవసరమైన సిబ్బందిని నియమించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్ల మూసివేతతో పాటు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులు నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం పరీక్షలకు 5 వేల 788 మంది జనరల్,1 వేయి 146 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 5వేల445 మంది జనరల్,1వేయి 57 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతీలాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## - ఆర్థిక ఇబ్బందుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నిర్మల్ మార్చి 2, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో వివిధ విభాగాలలో గత 20 ఏళు గా పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్ అన్నారు. శుక్రవారం 01-03-2024 మధ్యాహ్నం నిర్మల్ లోని వాసవి స్కూల్ నందు ఉద్యోగుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఉద్యోగులు చాలీచాలని జీతాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ పీజీ, బీఈడీలు పూర్తిచేసి అన్ని రకాల విద్యార్హతలు కలిగి ఉండి ప్రభుత్వ పరీక్ష ద్వారా ఎన్నికైన ఉద్యోగులను గత 20 ఏళ్లుగా జీతాలు కూడా పెంచకుండా ఒకే జీతంతో పనిచేస్తున్నామన్నారు. ఇందులో జిల్లా స్థాయిలో కంప్యూటర్ ఆపరేటర్లు సిస్టం అనలిసిస్టులు మండల సమన్వయకర్తలు, కంప్యూటర్ ఆపరేటర్లు మెసెంజర్లు, సిఆర్పిలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, సిఆర్ టి లు నాన్ టీచింగ్ స్టాఫ్ పాఠశాలల్లో పిటిఐలు, యుఆర్ ఎస్ సిబ్బంది, ఐఈఆర్ పి లు ఉన్నారన్నారు. విద్యా శాఖలో అందరూ కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత ప్రభుత్వాలకు ఎన్నో వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం శూన్యం అని వాపోయారు. గతంలో నెల రోజుల పాటు ధర్నాలు నిర్వహించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలైనా ఇప్పటివరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల గురించి పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేనట్లయితే మళ్ళీ ఆందోళనలు, నిరసనలకు దిగాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గజేందర్, బోజన్న, రాము, నరేష్, లింగన్న, ప్రసాద్, సాగర్, సవిత, నవత, సింధు తదితరులు పాల్గొన్నారు




# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి



**ఆదిలాబాద్ మార్చ్01 సూర్య మేజర్ న్యూస్ :** వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు.రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు.ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పనితీరు ప్రారంభం కావాలని అన్నారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా




కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీ.ఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి.

ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించ కూడదని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ గౌస్ ఆలం , అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో
# ఆకట్టుకున్న "మాక్ అసెంబ్లీ"

**భైంసా,మార్చ్ 01,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులేనగర్ పాఠశాలలో శుక్రవారం "మాక్ అసెంబ్లీ" కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వేదికను ఒక అసెంబ్లీ



మాదిరిగా ఏర్పాటు చేసి పాఠశాల 8వ,9వ తరగతి విద్యార్థులు ప్రతిపక్ష,అధికార పక్షం గా ఏర్పడి పర్యావరణ కాలుష్యంపై వాదోపవాదనలు నిర్వహించారు.ముఖ్యంగా వారి సంభాషణలో పరిసరాలు ఏ విధంగా శుభ్రం ఉంచుకోవాలి,పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి.జాతరలు,కుంభమేళాలు జరిగినప్పుడు ఏ విధంగా కాలుష్యం అవుతుంది.కాలుష్యాన్ని ఎలా నివారించాలి,ప్లాస్టిక్ వాడకుండా పండగలను,జాతరలను ఎలా చేయాలి.కాలుష్యాన్ని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై క్లుప్తంగా డిబేట్ రూపంలో విద్యార్థులు చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బి.దేవేందర్, పాఠశాల అకాడమీ ఇన్చార్జి సట్ల పోతన్న, ఆచార్యులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయండి

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి**

**మందమర్రి టౌన్, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్.**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతున్న విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి కోరారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభ మార్చి 4న ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే బహిరంగ సభకు ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆదరించి, ఓటువేసి, నరేంద్ర మోదీని మరొకసారి ప్రధానమంత్రి చేసి, దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు రొడ్డ మోహన్, ఎండి పాషా, మురుమురు రమేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, రాం కిష్టయ్య, శనిగారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్ లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసుల కవాతు

**కాగజ్ నగర్,01 మార్చి, సూర్య మేజర్ న్యూస్:** రానున్న ఏప్రిల్,మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల



సందర్భంగా శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలో కేంద్ర భద్రత బలగాలైనా రాపిడ్ యాక్షన్ ఫోర్స్( ఆర్.ఏ.ఎఫ్ ) పోలీసులు ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. కాగజ్ నగర్ డిఎస్పీ ఏ. కరుణాకర్, పట్టణ సీఐ టి. శంకరయ్యల నేతృత్వంలో భద్రత బలగాలు పట్టణంలో కవాతు చేశాయి.ఈ సందర్భంగా డిఎస్పీ కరుణాకర్, సీఐ శంకరయ్యలు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకే రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్ సెంటర్ లో శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందండి

**- ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి**

**మందమర్రి టౌన్, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కేంద్రాల్లో శిక్షణను స్థానిక యువత సద్వినియోగం చేసుకొని,



స్వయం ఉపాధి పొందాలని ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడత రెండు కోర్సులను పూర్తి చేసుకున్న యువతకు శుక్రవారం ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడతగా 21 మందితో డ్రోన్ టెక్నీషియన్ ట్రైనింగ్, 30 మందితో సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ రెండు ట్రైనింగ్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శిక్షణను విజయవంతంగా ముగించుకున్న యువత స్వయంకృషితో స్వయం ఉపాధి పొందాలని సూచించారు. స్థానిక నిరుద్యోగ యువత స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో శిక్షణ తీసుకుని ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జ్, జివిటిసి మేనేజర్ శంకర్, జివిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ జయంత్, పాల్, తేజ, డ్రోన్ టెక్నీషియన్ ఫ్యాకల్టీ సందీప్, జివిటిసి సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ కూల్చివేసి ఇల్లు కట్టుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర రవాణా శాఖ,బిసి వెల్ఫేర్ సొసైటీ మంత్రిని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు**



**బేల,మార్చి01,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సౌకర్యార్థం కోరకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బేల మండలంలోని సిర్సన్న గ్రామంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ను కూల్చివేసి ఇల్లు కట్టుకున్న టిఆర్ఎస్ నాయకుడి పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ,బీసీ వెల్ఫేర్ సొసైటీ మంత్రి పొన్నం ప్రభాకర్ను యువజన అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి శుక్రవారం సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రయాణ సౌలభ్యం కోసం ఎండ వాన వంటి పరిస్థితులను తట్టుకునేందుకు ఒక బస్టాండ్ను ఏర్పాటు చేసుకుంటే బేల మండలంలోని సిర్సన్న గ్రామంలో గడచిన పదేళ్లలో తామే అధికారంలో ఉన్నమని టిఆర్ఎస్ నాయకుడు అధికార గర్వంతో బస్టాండ్ను కూల్చివేసి ఇల్లు కట్టుకుంటున్నాడని అన్నారు.ప్రజలకు మంచి చేయాల్సిన అప్పటి టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఒంటెద్దు పోకడతో మాజీ మంత్రి జోగు రామన్న అండతో ఏకంగా ప్రయాణికులకు బస్టాండ్ లేకుండా చేశారని ఆరోపించారు.ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం టీఆర్ఎస్ నాయకుడు బస్టాండ్ని ఏద్రైతే కూల్చివేసి ఇల్లు కట్టుకుంటున్నాడని ఇదే విషయంపై గతంలో జిల్లా కలెక్టర్ సంబంధిత ఆర్టీసీ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు.అప్పటి అధికార పార్టీ నాయకులకు పై అధికారుల ఏలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రికి వివరించారు.ఆర్టీసీ బస్టాండ్ను కుల్చివేసి ఇల్లు కట్టుకుంటున్న కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు.మంత్రిని కలిసిన వారిలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన శ్రీకాంత్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ రావు,మావల మండల అధ్యక్షుడు శేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దామోదర్ రెడ్డి,నవీన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కాగజ్ నగర్ శాఖను ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాగజ్ నగర్,01 మార్చి, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని చిలువేరు మార్గ్లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (భారత ప్రభుత్వ రంగ సంస్థ) శాఖతో ఏటిఎంను శుక్రవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి శాఖను కాగజ్ నగర్ పట్టణంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని, వెనకబడిన ప్రాంతం కాబట్టి నిత్యం అందుబాటులో ఉండి ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలని సిబ్బంది కి సూచించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ శుశాంత్ కుమార్ గుప్తా, బ్యాంక్ మేనేజర్ నగేష్, వ్యాపారస్తులు చిలువేరు సత్యనారాయణ, రాచకొండ గిరీష్, చిలువేరు గంగన్న, పోలాడి హన్మంత రావు, కాసనగొట్టు వెంకటరమణ, గజ్జల సురేష్, చిలువేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

- లబ్ధిదారులు అంతా లబ్ధి పొందేలా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంఘ్వాన్



**నిర్మల్ మార్చి 1, సూర్య మేజర్ న్యూస్**

పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఎం విశ్వకర్మయోజన పథకంపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ పథకం అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్దీదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రటరీలు ఈ పథంలో చేతి వృత్తులవారు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన 18 రకాల చేతి వృత్తుల వారికి మొదటి విడతలో ఐదు శాతం వడ్డీకే లక్ష రూపాయల ఋణాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని 18 నెలల్లో చెల్లించిన వారికి రెండో విడతలో రెండు లక్షల ఋణాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఋణాన్ని30 నెలల్లో తిరిగి చెల్లించాలని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో, గ్రామ, వార్డు పంచాయితీల్లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దీదారులకు నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కాలంలో రోజుకి 500 రూపాయల చొప్పున వేతనం లభిస్తుందని అన్నారు. అనంతరం గ్రామాలవారీగా ఇప్పటివరకు దరఖాస్తుల నమోదు వివరాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్.డి.ఎం.చంద్రశేఖర్,డి.ఆర్.డి.ఓవిజయలక్ష్మి ,డీపీవో శ్రీనివాస్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రాజు, రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**ఖానాపూర్,మార్చి01, సూర్య మేజర్ న్యూస్:**

తెల్ల రేషన్ కార్డ్ వున్న వినియోగదారు లందరికీ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందజేస్తామని విద్యుత్ శాఖ డిఈ నాగరాజు అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లు దాటితే వినియోగదారులు పూర్తి బిల్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తు చేయని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్ల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో శ్రీనివాస్, సురేష్ కుమార్, సుమన్ కుమార్, శ్రీనివాస్,తిరుపతి,తదితర విద్యుత్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ రక్షణపై లేదు

- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ



**మందమర్రి టౌన్, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్.**

బొగ్గు ఉత్పత్తి మీద తప్ప, రక్షణ పై శ్రద్ధ చూపని సింగరేణి యాజమాన్యం తీరుతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం కేకే 5 గనిని ఆయన సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న అంతరం వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల రక్షణ కొరకు ఉపయోగించే ప్రతి వస్తువు కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. గనిలో రూఫ్ బోల్టర్ యంత్రాలు సరిగ్గా పనిచేయడం లేదని, అదేవిధంగా కార్మికులకు చేతి గ్లౌజులు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు. సింగరేణికి లాభాలు రావడానికి కారకులైన కార్మికుల రక్షణ విస్మరించిందని, యాజమాన్యం రక్షణ పనిముట్లు, పరికరాలు అందించి, కార్మికులకు ప్రాణహాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యానిదేనని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలని లేని తరుణంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు గుమ్మడి సంపత్, జవ్వాజి శ్రీనివాస్, మారం రాజు, తేజావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన



**మందమర్రి టౌన్, మార్చి 1, సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఉపాధి హామీ పథకం నిర్వహిస్తుందని, ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలు సమర్థవంతంగా పనిచేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ అన్నారు. మందమర్రి మండలంలోని శంకర్ పల్లి, సారంగపల్లి గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను శుక్రవారం పరిశీలించి మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతుండడంతో ఉదయం సమయంలోనే పనులు పూర్తిచేసుకుని ఇంటికి చేరుకోవాలని ఉపాధి హామీ కూలీలకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీలలోని నర్సరీలో మొక్కల సంరక్షణకు చేపట్టిన చర్యలను పరిశీలించి, పెరుగుతున్న వేసవి దృశ్యా మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వాటి సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు మార్గదర్శకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎంపిఓ బి బీరయ్య, ఈసీ రఘు, పంచాయతీ కార్యదర్శులు, టిఏ, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.



## వేధింపులకు గురి చేస్తే సఖి హెల్ప్ లైను వినియోగించుకోవాలి




**నిర్మల్ మార్చి, 2, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని చిట్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు శైలజ మౌనికలు మాట్లాడుతూ లింగ సమానత్వం ఆర్థిక విద్యపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే సఖి హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కోనూర్ గ్రామ పంచాయతీలో 2కోట్లతో రోడ్లు ఏర్పాటు చేయాలనీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ని కోరిన రత్నం ప్రభాకర్



**కాసిపేట మార్చి 01 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కోనూర్ గ్రామపంచాయతీలో గత 20సంవత్సరాల నుండి ప్రజలు కోనూర్ తంగేలపల్లి, కోనూర్ పల్లంగూడ రోడ్లు సరిగ్గా లేనందున తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని దానిని ఎలాగైనా పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క తో మాట్లాడి మంజూరు చేయించాలని శుక్రవారం హైదరాబాద్ లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ , మరియు కాసిపేట మండల సీనియర్ నాయకులు పూత్తురి సత్తయ్య కలిసి కోరడం జరిగింది. దానిపై గడ్డం వినోద్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సీతక్క తో మాట్లాడి రోడ్లు మంజూరు అయ్యేలా చేస్తానని కోనూరు గ్రామపంచాయతీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళను ప్రోత్సహించాలి

**నిర్మల్ మార్చి 1 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కళాభారతి చేనేత ఎగ్జిబిషన్ మేళాను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని సూచించారు. వారే స్వయంగా తయారుచేసిన చేనేత వస్త్రాలను ఎటువంటి అధిక భారం లేకుండా తక్కువ ధరలకే విక్రయిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

